# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 9 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | గురువారం | 10-4 -2025 | వెల : .రూ. 5.00

## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




### దేశానికి ఆదర్శంగా

# తెలంగాణ కులగణన




## కులగణన తేలితేనే ఆయావర్గాలకు న్యాయం

- వారి వాటా వారికి దక్కడంలో అవకాశం
- అలాంటి ప్రయత్నాలను అడ్డుకుంటున్న బీజేపీ
- రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్
- అహ్మదాబాద్ కాంగ్రెస్ సదస్సులో రాహుల్

**అహ్మదాబాద్, ఏప్రిల్ 09 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** కులగణన ద్వారా తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దేశమంతా కలుగణన జరగాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ అన్నారు. ఆయా వర్గాలకు వారి హక్కులు లభించాలంటే ఎవరు ఎంతమంది -మిగతా 2 లో



## భారతదేశంలో జైన మతం విడదీయలేని బంధం

- ఉగ్రవాదం లాంటి సవాళ్లకు జైనమత విలువలే సమాధానం
- మహావీర్ జయంత్యుత్సవంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ ఏప్రిల్ 09 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** భారత దేశానికి గుర్తింపు తీసుకురావడంలో.. జైన మతం వెలకట్టలేని పాత్రను పోషించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచానికి సవాళ్లుగా మారిన ఉగ్రవాదం, యుద్ధం, పర్యావరణ పరిరక్షణ లాంటి సమస్యలకు.. జైన మత విలువలు సమాధానం ఇవ్వగలవన్నారు. నవకర మహామంత్ర దివస్ సందర్భంగా ఢిల్లీలో జరిగిన -మిగతా 2 లో



## మోడీ దేశానికి తీవ్ర నష్టం

- ఆయనను తప్పిస్తేనే దేశానికి మోక్షం
- రాహుల్ ఆదేశాలతో కులగణన చేపట్టాం
- తెలంగాణ విముక్తికి పటేల్ కారణం
- తెలంగాణ ఇచ్చిన సోనియా ధన్యురాలు
- అహ్మదాబాద్ కాంగ్రెస్ సభలో రేవంత్ వ్యాఖ్యలు

**అహ్మదాబాద్, ఏప్రిల్ 09 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విభజించాలని చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. మోడీని తప్పిస్తే తప్ప దేశానికి విముక్తి లేదని అన్నారు. గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ గాడ్సే సిద్దాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని రేవంత్ విమర్శించారు. దేశ యువత ఏకం కావాల్సిన -మిగతా 2 లో



## సైబర్ ఫ్రాడ్ నేరాలపై ప్రత్యేక దృష్టి

-సవాళ్లకు అనుగుణంగా పోలీస్ శాఖ సన్నద్ధం
-పరిశ్రమల్లో మహిళా ఉద్యోగుల రక్షణ కోసం షీ టీమ్
-డీజీపీ జితేందర్ వెల్లడి

**హైదరాబాద్ ఏప్రిల్ 09 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** వాణిజ్య రంగంలో మారుతున్న సవాళ్లకు తగిన విధంగా స్పందించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ ముందడుగు వేస్తోందని డీజీపీ జితేందర్ తెలిపారు. ముఖ్యంగా సైబర్ ఫ్రాడ్ నేరాలను అరికట్టేందుకు ఐజీ ర్యాంక్ అధికారిని ప్రత్యేకంగా నియమించామన్నారు. -మిగతా 2 లో


### పెట్రోల్ ధరలతో

# కేంద్రం ఆర్థిక దోపిడీ

- సెస్సు వసూళ్లతో సొంత రాజకీయ ప్రచారాలు
- సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న మోడీ
- పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి
- కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరికి కేటీఆర్ లేఖ



**హైదరాబాద్ ఏప్రిల్ 09 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** పెట్రోల్ రేట్లను సెస్సుల రూపంలో పెంచుతూ మోదీ ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక దోపిడికి పాల్పడుతూ రాష్ట్రాల హక్కులను కబళిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. వసూలైన సెస్సులతో మౌలిక సదుపాయాలను కల్పించకుండా తమ సొంత రాజకీయ అజెండా ప్రచారాల కోసం వినియోగిస్తున్నారని మండిపడ్డారు. పన్నుల్లో రావాల్సిన న్యాయమైన వాటాను రాష్ట్రాలకు ఇవ్వకుండా దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలకు మోడీ ప్రభుత్వం పాల్పడు తుందని విమర్శించారు. -మిగతా 2 లో



## కీలక వడ్డీరేట్లను సవరించిన ఆర్‌బీఐ

- వరుసగా రెండోసారి రెపోరేటు 0.25 శాతం మేర తగ్గింపు
- తగ్గనున్న గృహ, వాహన రుణాల వడ్డీల భారం
- ద్రవ్యపరపతి కమిటీ నిర్ణయాలు ప్రకటించిన గవర్నర్ మల్హోత్రా
- బంగారం రుణాలపై ఆంక్షలు విధించే యోచనలో ఆర్‌బీఐ

**ముంబై ఏప్రిల్ 09 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ మళ్లీ సవరించింది. వరుసగా రెండోసారి రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ -మిగతా 2 లో



### ఏదో ఒకరోజు మోడీ

## దేశాన్ని అమ్మేస్తారు

- ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేట్ వరం అవుతున్నాయి
- ఎన్నికల సంస్థలు కూడా మోడీ గుప్పిట చిక్కుకున్నాయి
- బ్యాలెట్ పోరే దేశానికి శ్రీరామరక్ష
- అహ్మదాబాద్ కాంగ్రెస్ సభలో మల్లికార్జున ఖర్గే

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 09 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రధాని మోడీ ఏదో ఒకరోజు దేశాన్ని అమ్మేస్తారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. మోడీ స్వరాష్ట్రమైన గుజరాత్ అహ్మదాబాద్‌లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ- (ఏఐసిసి) సమావేశాలు జరుగుతున్నాయి. అహ్మదాబాద్‌లో జరుగుతున్న ఈ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. -మిగతా 2 లో

## కేసీఆర్‌ది సాగుభాష .. రేవంత్‌ది చావు భాష




- ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అటకెక్కించారు
- ఒక్క హామీ ఆమలు చేయలేక చతికిల పడ్డారు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

**సంగారెడ్డి, ఏప్రిల్ 09 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** కేసీఆర్‌ది సాగు భాష అయితే.. రేవంత్ రెడ్డిది చావు భాష అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డివి మాటలు తప్ప చేతలు లేవన్నది ప్రజలకు అర్థమయి పోయిందన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అయినా నెరవేర్చారా అని ప్రశ్నించారు. పటాన్‌చెరు -మిగతా 2 లో

## కోలుకుంటున్న మార్క్ శంకర్

- మరో మూడు రోజులు ఆస్పత్రిలోనే చికిత్స
- కొడుకు ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో పవన్ సంప్రదింపులు
- మార్క్ ఫోటోను విడుదల చేసిన కుటుంబ సభ్యులు



**అమరావతి, ఏప్రిల్ 09 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్నకుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. సింగపూర్‌లోని స్కూల్లో చోటు-చేసుకున్న అగ్నిప్రమాదంలో మార్క్ శంకర్ గాయపడ్డ సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో చిన్నారి -మిగతా 2 లో

# దేశానికి ఆదర్శంగా తెలంగాణ కులగణన

(మొదటి తరువాయి)

ఉన్నారన్న లెక్క తేలాల్సి ఉందన్నారు. ఏం సంస్థలలో దళితులు, ఆదివాసీలు, ఇతర వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదన్నారు. ఆదానీ, అంబానీ కంపెనీల ఉద్యోగుల జాబితా తీస్తే కూడా ఇది తెలుస్తుందన్నారు. ఇకపోతే రాజ్యాంగమే కాంగ్రెస్ ఆత్మ అని, దానిని పరిరక్షించుకునేందుకు మనమంతా కలసి పోరాడాలని అన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ మత స్వేచ్ఛ మీద దాడి చేస్తున్నాయని రాహుల్ గాంధీ అన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన 84వ కాంగ్రెస్ సమావేశంలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. మోడీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రాజ్యాంగం, మన ఐడియాలజీ అని, దానిని మనమే కాపాడుకోవాలన్నారు. కాంగ్రెస్ ఐడియాలజీ రాజ్యాంగమని.. అందుకే బీజేపీ ధ్వంసం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలు మన రాజ్యాంగాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఇది తన బాధ్యత అన్నారు. బీజేపీ తమ వ్యవస్థ మీద దాడి చేస్తుందని రాహుల్ గాంధీ అన్నారు. తెలంగాణాలో కులగణ అంశంపై స్పందించారు. కులగణనపై మంచి స్పందన వచ్చిందన్నారు. మైనార్టీలు, ఆదివాసులు, గిరిజనుల కోసం కాంగ్రెస్ పని చేస్తుందన్నారు. జాతీయ జన గణన చేసే వరకు పోరాటం చేస్తామన్నారు. తెలంగాణలో కుల గణనపై రేవంత్ రెడ్డి నాకు వివరించారు. తెలంగాణలో ఓసీలు, బీసీలు మైనార్టీలు ఎంత అనేది తేలింది. తెలంగాణ లో విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నాం. దేశానికే ఆదర్శంగా నిలిచాం. రాష్ట్రంలో ఓబీసీలు, దళితులు, ఆదివాసులకు సరైన ప్రాతినిధ్యం లేదని స్పష్టమైంది. బీసీల రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బిల్లు కేంద్రానికి పంపారు. రేవంత్‌రెడ్డి పంపిన బిల్లుపై కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. తెలంగాణలో కులగణనను విజయవంతంగా నిర్వహించారు. కులగణన ఆధారంగా రిజర్వేషన్లు పంచేందుకు ప్రయత్నం చేస్తున్నాం. కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంతో తెలుస్తుంది. కులగణన విషయంలో తెలంగాణ దేశానికి మార్గం చూపింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి అంశాన్ని తొలగిస్తాం. తెలంగాణలో 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలే ఉన్నారు. తెలంగాణ సంపదలో మాత్రం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తగిన భాగస్వామ్యం లేదు. వారి జనాభాకు అనుగుణంగా సంపదలోనూ తగిన వాటా అవసరం' అని రాహుల్ గాంధీ అన్నారు. దేశ జనాభాలోని 90 శాతం మంది జనాభాకు సరైన ప్రాతినిధ్యం లేదు. 90 శాతం మంది జనాభా అవకాశాలను లాగేసుకున్నారు. మీరందరూ లేకుండానే భారత్ జోడో యాత్ర రాహుల్ గాంధీ చేయగలడా? అని ప్రశ్నించారు. మహాత్మ గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్, అంబేద్కర్, గురునానక్, కబీర్ ఆలోచనల రూపం భారత రాజ్యాంగం అని రాహుల్ గాంధీ అన్నారు. భారత రాజ్యాంగం 75 ఏళ్ల నాటి పుస్తకంగా భావించరాదని.. వేలాది సంవత్సరాలుగా భారత దేశ ప్రజల ఆలోచన విధానమే భారత రాజ్యాంగం అని స్పష్టం చేశారు. రాజస్థాన్ లో సీఎల్పీ నేత దళితుడని.. గుడిలోకి వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారన్నారు. ఆయన గుడికి వెళ్లిన పాపానికి గుడిని శుభ్రం చేశారని అన్నారు. ఇది బిజెపి ఆలోచనా విధానామని, కానీ తమ కార్యకర్తలు దళితులు, ఆదివాసులు అందరికీ గౌరవం ఇస్తారని చెప్పారు. దేశ సమస్యలు తీర్చాలంటే.. దేశాన్ని ఎక్స్‌రే తీయాలని కాంగ్రెస్ అగ్రనేత అన్నారు. దళితులు, ఆదివాసీల సమస్యలపై దృష్టిపెట్టాలన్నారు. దళితులు, ఆదివాసీలకు న్యాయం జరుగుతోందా అనే ప్రశ్న తలెత్తుతోందన్నారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదని రాహుల్ విమర్శించారు. చనిపోయాక నా గురించి ప్రజలు ఏం ఆలోచిస్తారనేది అనవసరం. నేను అనుకున్న పనులు పూర్తి చేశాక ప్రజలు మరిచిపోయినా నాకు అభ్యంతరం లేదు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోదీ ఒక్కొక్కటిగా విక్రయిస్తున్నారు. ఇద్దరు వ్యాపారవేత్తలకే వాటిని అప్పగిస్తున్నారు. ఎయిర్‌పోర్టులు, గనులు, సిమెంట్, స్టీల్ సహా కీలక పరిశ్రమలన్నీ ఓ పారిశ్రామికవేత్తకే కట్టబెడుతున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో భాజపా అక్రమాల ద్వారా గెలిచింది. అక్కడ ఓటరు జాబితా కోరితే ఇంతవరకు ఇవ్వలేదన్నారు. ఆర్ఎస్ఎస్, భాజపా రోజూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూనే ఉన్నాయి. దేశంలో కులగణన చేపట్టాలని ప్రధాని మోదీని కోరాం. దీనికి ప్రధాని సహా ఆర్ఎస్ఎస్ తిరస్కరించింది. లౌకిక భావనకు ఆర్ఎస్ఎస్ వ్యతిరేకం అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఇకపోతే మోడీకి అత్యంత సన్నిహితుడైన ట్రంప్ టారిఫ్‌లతో ఆర్థిక ఉత్పాతం దూసుకు వస్తోందని హెచ్చరించారు. బంగ్లా తాత్కాలిక సారథితో సమావేశంలోనూ మోడీ నోరు మెదపలేదని అన్నారు. ఎప్పుడూ తనగురించి గొప్ప చెప్పుకునే మోడీ తన దారేందో చెప్పరని, కానీ ఇందిరా ఓ సమయంలో తనది భారత్ దారని గర్వంగా చెప్పారని గుర్తు చేశారు. ఈ వేదికపై సోనియా, అంబికా సోనీ, ఖర్గే, కెసి వేణుగోపాలు, సిఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు.

# మోడీ దేశానికి తీవ్ర నష్టం

(మొదటి తరువాయి)

సమయమొచ్చిందన్నారు. యువతకు గాంధీ బాటలో నడుస్తూ.. మోదీ, గాడ్సేలను ఓడించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అంటే ప్రధాని మోదీకి భయం..మోదీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాడనే లోక్‌సభలో రాహుల్ గాంధీకి మైక్ ఇవ్వలేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వంలో మోదీకి, అమిత్ షాకు ఉద్యోగాలు వచ్చాయి తప్ప.. నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం కూడా రాలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. నెహ్రూ నేతృత్వంలో పటేల్ నిజాం నుంచి తెలంగాణకు విముక్తి కలిగించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియాగాంధీ.. దేశాన్ని విభజించడమే మోదీ లక్ష్యం అందుకే తెలంగాణలో బీజేపీని, మోదీని అడుగు పెట్టనివ్వం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ గాంధీ సిద్దాంతాలను ముందుకు తీసుకెళ్తుంది.దేశ యువత ఏకమై మోదీకి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన -టైం వచ్చిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. దేశంలో కుల గణన చేపట్టిన తొలి రాష్ట్రం

తెలంగాణే అని గర్వంగా తెలిపారు. రాష్ట్రంలోని కుల గణనను తాము విజయవంతంగా పూర్తి చేశామని, అదే తరహాలో దేశవ్యాప్తంగా కూడా జనాభా గణనతో పాటు కుల గణన జరగాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం 21 వేల కోట్ల వ్యవసాయ రుణాలను మాఫీ చేశామని వెల్లడించారు. రైతులపై భారం తగ్గించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ నిర్ణయం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీపాలనలో దేశానికి అభివృద్ధి కన్నా మోసం ఎక్కువగా జరిగిందని ఆరోపించారు. రాహుల్ గాంధీతో కలిసి గాంధీ పరివారమంతా పనిచేయాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం, సమానత్వం, నైతికత కోసం పోరాడే నాయకుడిగా రాహుల్ గాంధీని ఆదరించాలని కోరారు. కాగా మోడీ పరివారాన్ని గాడ్సే పరివారంగా అభివర్ణించి తీవ్ర విమర్శలు చేశారు.

# పెట్రోల్ ధరలతో కేంద్రం ఆర్థిక దోపిడీ

(మొదటి తరువాయి)

దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతికి గణనీయంగా సహకరిస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రాలు నిధుల కొరతతో అల్లాడుతుంటే అక్రమంగా వసూలు చేస్తున్న సెస్సులతో సమకూరుతున్న ఆదాయంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తుందన్నారు. ఆకాశాన్నంటుతున్న పెట్రో ధరలపై కేంద్ర పెట్రోలియం,సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి బహిరంగ లేఖ రాసిన కేటీఆర్, ఇంధన ధరల్లో ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన దేశాల్లో ఒకటిగా మనదేశం నిలిచిందని విమర్శించారు. భూటాన్, పాకిస్తాన్, ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన శ్రీలంకలో కూడా పెట్రో, డిజిల్, ఎల్‌పీజీ ధరలు భారత్‌లో కంటే చౌకగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఎల్పీజీ సిలిండర్ ధర రూ. 1,100 దాటడం పేద, మధ్యతరగతి ఆడపడుచులకు భరించలేని భారంగా మారిందన్నారు కేటీ-ఆర్. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన ఒక క్రూరమైన జోక్‌గా మారిందన్నారు. ఒకప్పుడు ఉజ్వల యోజన కింద సిలిండర్లు తీసుకున్న మహిళలు, పెరిగిన గ్యాస్ ధరలతో మళ్లీ కట్టెలపైనే వంట చేస్తున్నారని చెప్పారు. గతంలో అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు 100 డాలర్లు దాటినప్పుడు కూడా ఇప్పటితో పోలిస్తే దేశంలో ఇంధన ధరలు తక్కువగా ఉన్నాయని, ఇప్పుడు క్రూడ్ ధరలు తగ్గినప్పటికీ ప్రజలపై భారం పెంచడం దేనికి సంకేతమని కేటీఆర్ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులతో పాటు బిజెపి నేతలు అంతా గతంలో పెట్రో ధరలు తగ్గించమని ఆందోళన కార్యక్రమాలు చేసిన విషయాన్ని కేటీఆర్ తన లేఖలో ప్రస్తావించారు. కేంద్రం పెంచుతున్న పెట్రోల్ గ్యాస్ ధరల వలన పేద ప్రజల జేబులు ఖాళీ అవుతుండగా ఆయిల్ కంపెనీలకు వేలకోట్ల రూపాయలు చేరుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ధరలు స్థిరంగా ఉంచి, ఓట్లు- పండగ అయిపోగానే పెంచడం ప్రజల్ని వంచించడమే అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మినిమం గవర్నమెంట్, మాక్సిమం గవర్నన్స్ అన్న కేంద్ర ప్రభుత్వ నినాదం 'మాక్సిమం టాక్సేషన్, మినిమం రిలీఫ్'గా మారిందని విమర్శించారు. మోడీ చెప్పిన 'అచ్చే దిన్' అంటే ఈఎంఐలు కట్టలేక, ఇంధన బిల్లుల భారం భరించలేక మిడిల్ క్లాస్ సతమతమవడం, సిలిండర్ తెచ్చుకోవాలా? సరుకులు కొనుక్కోవాలా? అన్న మీమాంసలో పేదలు ఉండిపోవడం, రాష్ట్రాలు తమ స్వయంప్రతిపత్తిని కోల్పోవడమేనా అని కేటీఆర్ పశ్నించారు. దేశంలోని కోట్లాది ప్రజల తరపున రాసిన ఈ లేఖలో, ప్రజల తరపున కొన్ని డిమాండ్లను కేంద్రమంత్రి ముందు కేటీఆర్ ఉంచారు.

## కేసీఆర్‌ది సాగుభాష .. రేవంత్‌ది చావు భాష

(మొదటి తరువాయి)

నియోజకవర్గ ఇంచార్జి ఆదర్శ్ రెడ్డి పాదయాత్ర అనంతరం బుధవారం సిద్ధి వినాయక దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఈ రోజు రాష్ట్రమంతా కూడా కేసీఆర్ వైపు చూస్తున్నది. ఏడాది పాలనలో ప్రజలకు పాలేవో,నీళ్ళేవో అర్థం అయిపోయింది. నో ఎల్ఆర్ఎస్ అని అన్నారు కానీ ఇప్పుడు ఎల్ఆర్ఎస్ ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. మేము వస్తే ఫార్మాసిటీ భూములన్ని రైతులకు వాపసిస్తామని అన్నారు. ఇప్పుడేమో 16 వేల ఎకరాలు ఫార్మా సిటీ కోసం స్వీకరిస్తామని ప్రకటించారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్‌ది సాగు భాష అయితే రేవంత్ రెడ్డిది చావు భాష. కేసీఆర్ ఎప్పుడు మాట్లాడిన మిషన్ కాకతీయ కింద చెరువులు బాగు చేయాలి అనేది. ప్రాజెక్టుల నిర్మాణం చేసి రైతులకు నీళ్లు అందించాలని చెప్పేది. రేవంత్ రెడ్డి మాట్లాడితే పేగులు మెడలో వేసుకుంటా, తొక్కుతా చంపుతా తొడలదర కొడతా ఇలాంటి భాష రేవంత్ రెడ్డిది. ఢిల్లీలో కూడా రేవంత్ రెడ్డి పని అయిపోయింది. ఢిల్లీలో బిసి సభకు రాహుల్ గాంధీని తీసుకొని వస్తా పార్లమెంట్‌లో బిల్లు ఆమోదింపజేస్తానని అన్నాడు. వీళ్ళ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఢిల్లీలో ఉండి కూడా ధర్నాకు రాలేదు. రాహుల్ గాంధీ, సోనియాగాంధీ మరుసటి రోజు రేవంత్ రెడ్డి లేకుండా పిసిసి అధ్యక్షులతో ఉపముఖ్యమంత్రితో ఫోటోలు దిగారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

## ఏదో ఒకరోజు మోడీ దేశాన్ని అమ్మేస్తారు

(మొదటి తరువాయి)

'దేశ ఆర్థిక వ్యవస్థలో గుత్తాధిపత్యం నెలకొల్పబడుతోంది. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్నారు. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ దెబ్బతింది. వారు బలహీన వర్గాల వారికి ఉద్యోగాలు ఇవ్వడం లేదు. వారు ప్రభుత్వరంగాన్ని ఒక్కొక్కటిగా అమ్మేస్తూ.. తమ స్నేహితులకు సహాయం చేస్తున్నారు. ఇదే కొనసాగితే.. మోడీ ఏదో ఒకరోజు ఈ దేశాన్ని అమ్మేస్తారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నిర్మించిన ప్రభుత్వ రంగ కర్మాగారాలను నాశనం చేస్తున్నారు. మీరు, నేను దేశం కోసం ఏం చేస్తున్నాం? భవిష్యత్ తరాలకు మనం ఏమి ఇవ్వాలనుకుంటున్నాము? కాంగ్రెస్‌ను దుర్భాలాషలాడడం తప్ప మోడీ దగ్గర వేరే సమాధానాలు లేవు అని ఆయన అన్నారు. నేడు ఎన్నికల సంస్థలు కూడా వారి నియంత్రణలోకే వెళ్లాయి. ప్రభుత్వం ప్రతిదానిలో జోక్యం చేసుకుంటూ తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. ఎన్నికల్లో మోసాలు జరుగుతున్నాయి. ఎలక్ట్రానిక్ టెక్నాలజీ అభివృద్ధి చెందడంతో.. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలు ఇవిఎంలను వదిలి బ్యాలెట్‌పేపర్స్ వైపు మళ్లాయి. ప్రపంచంలో ఇవిఎంలు ఎక్కడా అందుబాటులో లేవు. దేశంలో 140 కోట్ల మంది ప్రజాస్వామ్యాన్ని నమ్ముతారు. ఇప్పుడో లేక తరువాతో.. ఈ దేశ యువత మనకు ఇవిఎంలు వద్దు.. బ్యాలెట్ పేపర్లు కావాలని నినదిస్తారు అని ఖర్గే అన్నారు.

## భారతదేశంలో జైన మతం విడదీయలేని బంధం

(మొదటి తరువాయి)

కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రాచీన మతానికి చెందిన సంప్రదాయాన్ని, వారసత్వాన్ని, ప్రబోధనలను రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టు-బడి ఉందని మోదీ తెలిపారు. పార్లమెంట్ బిల్డింగ్ లో జైన తీర్థంకరుల విగ్రహాలు ఉన్నట్లు- చెప్పారు. జైన మతంలో ఉన్న అనేకాంతవాదం గురించి ఆయన ప్రస్తావించారు. నిజం అనేది అనేక రూపాల్లో వ్యక్తం అవుతుందన్నారు. జైన మతంలో ఒకరిపై ఒకరు ఆధారపడుతారన్న వాస్తవాన్ని గుర్తింపు ఉందని, అందుకే వాళ్లు స్వల్ప స్థాయిలో కూడా హింసను ఆమోదించరన్నారు. శాంతి, సామర్యం, పర్యావరణ పరిరక్షణలో ఇదే కీలకం అన్నారు. భారతీయ ఆధ్యాత్మిక వైభవానికి జైన సాహిత్యం వెన్నుముకగా నిలుస్తుందన్నారు.

## సైబర్ ఫ్రాడ్ నేరాలపై ప్రత్యేక దృష్టి

(మొదటి తరువాయి)

గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం నార్కోటిక్స్ బ్యూరో ఏర్పాటుచేసినట్లు వెల్లడించారు. పరిశ్రమల్లో మహిళా ఉద్యోగుల రక్షణ కోసం షీ టీ-మ్‌ను ఏర్పాటు చేయడం, వారి ప్రయాణ సౌకర్యార్థం షీ షటిల్ బస్సులు అందుబాటులోకి తేవడం వంటి చర్యలను వివరించారు. తెలంగాణ వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో మెరుగైన పోలీస్ నిఘా , ప్రజా భద్రతపై రాష్ట్ర డీజీపీ జితేందర్‌తో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సాంకేతిక పోలీసింగ్, సైబర్ భద్రత, మహిళా ఉద్యోగుల రక్షణ, ప్రభుత్వ-ప్రైవేట్ రంగాల భద్రతా సహకారంపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీజీపీ జితేందర్ మాట్లాడుతూ, ప్రభుత్వ-ప్రైవేట్ రంగాల మధ్య భద్రత విషయంలో అంతరాన్ని తగ్గించడమే ఈ సమావేశ ఉద్దేశం అన్నారు. పరిశ్రమల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. వేధింపులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటు-న్నామన్నారు. గత ఐదేళ్లలో తెలంగాణ ప్రభుత్వం పోలీస్ శాఖకు రూ.800 కోట్లు మంజూరు చేసినట్లు- జితేందర్ తెలిపారు. 100 డయల్ సేవలు మెరుగు పడటంతోపాటు పోలీస్ పనితీరు దేశంలోనే కాక, అంతర్జాతీయంగా ప్రశంసలందుకుంటోందని పేర్కొన్నారు. తెలంగాణలో అన్ని రంగాల అభివృద్ధి పోలీస్ భద్రతపై ఆధారపడి ఉంది. శాంతి భద్రతలను కాపాడడంలో మా బాధ్యతను నిజాయితీగా నిర్వర్తిస్తున్నాం, అని డీజీపీ జితేందర్ తెలిపారు.

## కీలక వడ్డీరేట్లను సవరించిన ఆర్‌బీఐ

(మొదటి తరువాయి)

గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడించారు. దీంతో రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి దిగొచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనూ కీలక వడ్డీరేట్లను కేంద్ర బ్యాంకు 25 బేసిస్ పాయింట్లు- తగ్గించిన సంగతి తెలిసిందే. ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. రెపో రేటుపై 25 బేసిస్ పాయింట్లు- తగ్గించినట్లు- ఆయన వెల్లడించారు. దీంతో గృహరుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశాలు ఉన్నాయి. రెపోరేటును 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గించినట్లు ఆర్బీఐ గవర్నర్ తెలిపారు. రెపో రేటు- తగ్గించడం వల్ల .. బ్యాంకులపై రుణభారం తగ్గనున్నది. దీని వల్ల బ్యాంకులు కూడా కస్టమర్లకు తక్కువ రేటుకే వడ్డీ ఇచ్చే అవకాశాలు ఉంటాయి. ఫలితంగా రుణాలపై ఈఎంఐలు తగ్గే ఛాన్సు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. రెపో రేటను 6 శాతానికి తగ్గించాలని ద్రవ్య పరపతి విధాన కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు- ఆర్బీఐ గవర్నర్ మల్హోత్రా తెలిపారు. తగ్గింపు నిర్ణయానికి మానిటరీ పాలసీ కమిటీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు ఆర్‌బీఐ గవర్నర్ వెల్లడించారు. ఈ సందర్భంగా స్థిర విధానం నుంచి సర్దుబాటు వైఖరికి మరాలని కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. వడ్డీరేటు తగ్గింపుతో గృహ, వాహన, ఇతర రుణాల వడ్డీరేట్లు తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక అనిశ్చితులు పెట్టుబడులు, వినిమయంపై ప్రతికూల ప్రభావం చూపించనున్నాయి. ఫలితంగా వృద్ధి రేటు నెమ్మదించొచ్చని కూడా గవర్నర్ అభిప్రాయపడ్డారు. అధిక సుంకాలతో ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడనుంది. తయారీ రంగం పునరుద్ధరిస్తున్న సంకేతాలు కన్పిస్తున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు- 6.5శాతంగా నమోదయ్యే అవకాశాలున్నాయి. తొలి త్రైమాసికంలో 6.5శాతం, రెండో త్రైమాసికంలో 6.7శాతం జీడీపీ నమోదవ్వొచ్చని అంచనా. మూడు, నాలుగు త్రైమాసికాల్లో వృద్ధిరేటు వరుసగా 6.6శాతం, 6.3శాతం ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. ఆహార పదార్థాల ధరలు తగ్గుముఖం పడుతుండటంతో 2025-26 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 4శాతానికి దిగి రావొచ్చని అంచనా.

## కోలుకుంటున్న మార్క్ శంకర్

(మొదటి తరువాయి)

మార్క్ కాళ్లు, చేతులకు గాయాలు కాగా, ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది. ప్రస్తుతం అతడు సింగపూర్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ అప్పటికప్పుడు సింగపూర్‌కి బయలుదేరి వెళ్లగా.. పవన్ తర్వాత మెగాస్టార్ చిరంజీవి ఫ్యామిలీ కూడా మార్క్‌ని చూడడానికి వెళ్లారు. అయితే తాజాగా మార్క్ శంకర్ ఆసుపత్రిలో కోలుకుంటున్నట్లు ఫొటోను కుటుంబసభ్యులు విడుదల చేశారు. ఈ ఫొటోలో మార్క్ విజయానికి సంకేతం చూపిస్తున్నట్లుగా పోజ్ ఇచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటో ప్రస్తుతం వైరల్‌గా మారింది. మరోవైపు మార్క్ పూర్తిగా కోలుకోవడానికి మూడు రోజులు పట్టనున్నట్లు సమాచారం. గత రాత్రి హైదరాబాద్ నుంచి సింగపూర్‌కు పవన్ కళ్యాణ్ సహా చిరంజీవి దంపతులు వెళ్లారు. పవన్ కళ్యాణ్ నేరుగా ఆసుపత్రికి చేరుకొని మార్క్‌ను కలిశారు. చేతులు, కాళ్లకు కాలిన గాయాలు కావడంతో పాటు, ఊపిరితిత్తులకు పొగ చేరడంతో అత్యవసర వార్డులో చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడ వైద్యులు, అధికారులతో పవన్ కళ్యాణ్ ఇప్పటికే మాట్లాడారు. మార్క్ కోలుకుంటున్నాడని, ఊపిరితిత్తుల దగ్గర పొగ చేరడంతో ఆ కారణంగా తలెత్తే ఆరోగ్యపరమైన ఇబ్బందుల గురించి పరీక్షలు చేస్తున్నామని వారు పవన్ దృష్టికి తీసుకొచ్చారు. మూడు రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలోనే మార్క్‌కు పరీక్షలు చేయాల్సి ఉంటుందని ఆసుపత్రి వైద్యులు వెల్లడించారు. అయితే, తాజాగా మార్క్ శంకర్‌కు

సంబంధించిన ఒక ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ ఫోటోలో మార్క్ కాళ్లకు గానీ, చేతులకు గానీ ఇబ్బంది పెట్టే అంత గాయాలు అయితే కనిపించడం లేదు. మోచేతి దగ్గర ఒక కట్టుతో పాటు, ముఖానికి ఆక్సిజన్ సిలిండర్‌తో మార్క్ కనిపిస్తున్నాడు. రెండు చేతులతో థమ్స్‌అప్ చూపిస్తూ, తాను బాగానే ఉన్నానని చెప్పే ప్రయత్నం చేస్తున్నట్టు కనిపిస్తోంది.

## తెలుగు పంచాంగం 10/4/2025,గురువారం



సూర్యోదయం & సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 6:07
సూర్యాస్తమయం: సాయంత్రం 6:27
తిథి
శుక్ల త్రయోదశి: ఏప్రిల్ 9 రాత్రి 10:55 నుండి ఏప్రిల్ 11 రాత్రి 1:00 వరకు
నక్షత్రం
పుబ్బ: మధ్యాహ్నం 12:24 వరకు
ఉత్తర ఫల్గుణి: మధ్యాహ్నం 12:24 నుండి ఏప్రిల్ 11 మధ్యాహ్నం 3:10 వరకు ?
అశుభ సమయాలు (దోషకాలాలు)
రాహు కాలం: మధ్యాహ్నం 1:49 నుండి 3:22 వరకు
యమగండం: ఉదయం 6:07 నుండి 7:39 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 10:14 నుండి 11:03 వరకు
మధ్యాహ్నం 3:09 నుండి 3:59 వరకు
వర్జ్యం: రాత్రి 8:26 నుండి 10:13 వరకు ?
శుభ సమయాలు (శుభ ముహూర్తాలు)
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:52 నుండి 12:42 వరకు ?
అమృతకాలం: ఉదయం 5:20 నుండి 7:06 వరకు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:30 నుండి 5:18 వరకు ?

# ప్రాథమిక హక్కులు రాజ్యాంగం కల్పించిన ఒక వరం

### –వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి రజని




**వనపర్తి,ఏప్రిల్ 09 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రాథమిక హక్కులు రాజ్యాంగం కల్పించిన ఒక వరం అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి రజని అన్నారు. బుధవారం వనపర్తి పట్టణంలోని బాలుర షెడ్యూల్ కులాల, షెడ్యూల్ ట్రైబ్ వసతి గృహాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు జిల్లా జడ్జి రజని ముఖ్యఅతిథి గా హాజరైన సందర్భంగా ఆమె మాట్లాడారు. విద్యార్థులకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను వినియోగించుకుంటూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. మాదకద్రవ్యాలకు మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడి యువత వారి జీవితాలను ఎలా నాశనం చేసుకుంటున్నారు, ఆ అలవాటు నుండి ఎలా బయటపడాలో సూచించే తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థచే రూపొందించబడిన లఘు చిత్రాలను విద్యార్థులకు చూపించారు. చట్టాలను వివరించడంలో భాగంగా వినియోగదారుల చట్టం, బాల్యవివాహాల చట్టం, మోటార్ వెహికల్ యాక్ట్, బాల కార్మికుల చట్టం, సైబర్ క్రైమ్స్ గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి ఉత్తరయ్య అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఏం రఘు, వసతి గృహం సిబ్బంది సత్యనారాయణ, శివశంకర్ విద్యార్థులు, పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్ ఎస్ యు ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**వనపర్తి,ఏప్రిల్ 09 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశానుసారం బుధవారం ఎన్ ఎస్ యు ఐ 55వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి జిల్లా నాయకులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోజెండా ఎగురవేసి ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. సందర్భంగా ఎన్ ఎస్ యూ ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్ మాట్లాడుతూ,ప్రజాస్వామ్యం, లౌకికవాదం, స్వేచ్ఛ,నాణ్యమైన విలువల ఆధారంగా బాధ్యతాయుతమైన పౌరులు, నాయకులను రూపొందించేందుకు విద్యార్థి సమాజానికి సాధికారత కల్పించాలనే లక్ష్యంతో , కేరళ విద్యార్థి సంఘం పశ్చిమ బెంగాల్ ఛత్ర పరిషత్‌లను విలీనం చేస్తూ 1971లో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ దీనినిఏర్పాటు చేశారని,నేడు దేశంలోని అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఉంది అనిఅన్నారు. ఈ విద్యార్థి సంఘంలో ప్రతి ఒక్క విద్యార్థికి విద్యార్థి దశ నుండే ప్రశ్నించే తత్వం సమస్యలపై పోరాడే తత్వం నాయకత్వవంటి లక్షణాలను పెంపొందించి వారిని గొప్ప పౌరులుగా తీర్చి దిద్దుతుందని ఎన్.ఎస్.యు.ఐ లో పని చేసి ఎందరో కేంద్రరాష్ట్ర స్థాయిలో గొప్ప గొప్పపదవులు అధిరోహించారని వారు అన్నారు. ప్రస్తుత తెలంగాణ రాష్ట్రం నుంచి మాజీ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు బలమూరు వెంకట్ విద్యార్థి,నిరుద్యోగులు పక్షాన గలమెత్తి బి ఆర్ ఎస్ ప్రభుత్వంపై నిరంతర పోరాటం చేసినందుకుగాను అధిష్టానం ఆయన కష్టాన్ని గుర్తించి మ్మెల్సీ గాఅవకాశం కల్పించిందని, అలాగే బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి గతంలో ఎన్.ఎస్.యు.ఐ విభాగంలో చురుకుగా పని చేసే గుర్తించి ఈరోజు టీపీసీసీ అధ్యక్షులుగా ఎమ్మెల్సీ గా అవకాశం కల్పించింది, ఇలా అనేక మందికి అవకాశాలు కల్పించింది అని అన్నారు ప్రస్తుతం ఇప్పుడు రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న వెంకట్ స్వామి తో పాటు ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకత్వంలో పనిచేస్తున్న అందరికి కూడా కార్యకర్తలకు భవిష్యత్తులో తగిన గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు . ఎన్.ఎస్.యు.ఐ సంఘంలో పని చేసే ప్రతి ఒక్కరూ విద్యారంగ సమస్యలపై అలాగే నిరుద్యోగ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూనే ఉండాలని అలాగే సమాజంలో జరిగే సామాజిక రాజకీయ ఆర్థిక విషయాలపై ఎల్లవేళలా అధ్యయనం చేస్తూ సమస్యలపై పోరాటం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారుఎన్ ఎస్ యు ఐ విద్యారంగ సమస్యలపై విస్తృతంగా పోరాటం సాగిస్తూ ప్రభుత్వ ప్రైవేట్ విద్యా సంస్థలతో పాటు విశ్వవిద్యాలయాల్లోని సమస్యల పట్ల ఎప్పటికప్పుడు వాళ్ల గళాన్ని వినిపిస్తూ విద్యారంగ అభ్యున్నతి తో పాటు సమసమాజ స్థాపన కోసం అహర్నిశలు శ్రమిస్తూ ఉందని వారు అన్నారు. గత సంవత్సరాల నుండి విద్యారంగ సమస్యలపై అనేక పోరాటాలు చేస్తూ విద్యార్థుల పక్షాన నిలుస్తూ క్రమశిక్షణ కలిగిన విద్యార్థి సంఘంగా పేరుగాంచినది ఎన్.ఎస్.యు.ఐ అని అన్నారు. అనంతరం బి ఆర్ ఎస్ చేసినటువంటి మోసాలను తిప్పి కొట్టి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో సాధించుకొని ప్రజలకు ఇచ్చిన మాటను తూచా తప్పకుండా అమలు పడుతున్నటువంటి ప్రభుత్వమే అది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అంటూ రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో అనేక ప్రజాపాలనలో ప్రజాపథకాలు ప్రజలకు అందుతున్నాయి 10 లక్షల ఆరోగ్య భీమా 200 యూనిట్ విద్యుత్ కావచ్చు, 500 వందలకే గ్యాస్ సిలిండర్, ఉచిత బస్ ప్రయాణం రెండు లక్షల రుణమాఫీ. రైతు భరోసా రేషన్ కార్డు ఉన్న ప్రతి పేదవాడికి సన్నబియ్యం ఇలా అనేక పథకాలు ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో అందుతున్నాయి, కానీ కొన్ని బీజేపీ రాజ్యాంగబద్ధంగా ఉన్నటువంటి రాజ్యాంగాన్ని ఈరోజు తొలగించే ఆలోచనలో బీజేపీ ప్రభుత్వం ఉంది రానున్న రోజుల్లో దేశంలో కూడా ప్రజలకు వాస్తవాలను తెలియజేస్తూ రానున్న రోజుల్లో బిజెపి పార్టీని గద్ద దించే వరకు,ప్రతి ఒక నాయకుడు విరమించకూడదని వారు పిలుపునిచ్చారు.రానున్న రోజుల్లో రాష్ట్ర విద్యార్థులకు పెద్ద ఎత్తున ప్రయోగాలు చేకూర్చే విధంగా నిర్వహిస్తామని ఆయన అన్నారుతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి యువ వికాస్ ని కూడా అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు మరోసారి నాయకులకు రాష్ట్రవ్యాప్తంగా ఎన్ ఎస్ యు ఐ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ మాజీ కౌన్సిలర్స్ ఎన్ఎస్ యు ఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## మహావీర్ జయంతి సందర్భంగా నేడు మాంసం దుకాణాలు బంద్

**హైదరాబాద్,ఏప్రిల్ 09( నీలగిరి ఎక్స్ ప్రెస్)** నగరంలో నేడు అన్నీ మటన్, చికెన్ షాపులు మూసివేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. జైన మతంలో అత్యంత ముఖ్యమైన పండుగలలో ఒకటైన మహావీర్ జయంతిని పురస్కరించుకుని, నేడు నగరంలోని అన్ని నాన్ వెజ్ షాపులు మూసివేయాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రకటించింది.ఆ రోజున చికెన్, మటన్, బీఫ్, చేపలు, ఇతర మాంసం ఉత్పత్తులను విక్రయించే అన్ని దుకాణాలను మూసివేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేశారు. జైన సమాజం మతపరమైన భావాలను, వారి “అహింస” సూత్రాన్ని గౌరవిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నారు.

## షేక్‌పేట్ మండల రెడ్‌క్రాస్ కన్వీనర్‌గా కోడిచెర్ల రమేష్



**హైదరాబాద్, ఏప్రిల్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హైదరాబాద్ రెడ్‌క్రాస్ సొసైటీ శాఖ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి డాక్టర్ కోడిచెర్ల రమేష్‌ను బంజారాహిల్స్ షేక్‌పేట్ మండల కన్వీనర్‌గా నియమిస్తూ పదవిని అప్పగించారు. మాసబ్‌ట్యాంక్‌లోని రెడ్‌క్రాస్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇందిరానగర్, బంజారాహిల్స్ రోడ్ నెం.2లో నివసిస్తూ, అనేక సామాజిక సేవ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న కోడిచెర్ల రమేష్ సేవలను గమనించిన భీమ్ రెడ్డి, ఆయన్ను లైఫ్‌టైం మెంబర్‌గా చేసి, అనంతరం కన్వీనర్‌గా నియమిస్తూ ధృవపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రమేష్‌కు ఘనంగా సన్మానం కూడా చేశారు. “నా పై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన చైర్మన్ భీమ్ రెడ్డి కి ధన్యవాదాలు. రెడ్‌క్రాస్ స్ఫూర్తికి తగిన విధంగా సేవలందిస్తాను” అని డాక్టర్ కోడిచెర్ల రమేష్ పేర్కొన్నారు.

## ఎస్ఎస్సి పరీక్షల మూల్యాంకన కేంద్రాల్లో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి...

### – హైదరాబాద్ డిఈఓ కు టిపిటిఎఫ్ వినతి

**హైదరాబాద్, ఏప్రిల్ 9(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఎస్ఎస్సి పరీక్షల మూల్యాంకన కేంద్రాల్లో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ హైదరాబాద్ జిల్లా శాఖ డీఈఓ కు ప్రాతినిధ్యం చేయడం జరిగింది. డీఈఓ సమస్యల పరిష్కారం కోసం సానుకూలంగా స్పందించారు.

**సమస్యలు:** మూల్యాంకనం నిర్వహిస్తున్న సిబ్బందికి సరిపడా స్టేషనరీ అందించాలి. వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా మూల్యాంకనం నిర్వహించే గదులలో కూలర్స్ సదుపాయం కల్పించాలి.

గదుల్లో, కరిడార్లలో ఎండ తగలకుండా క్యారిడార్స్ లో గ్రిల్స్ కు కర్టెన్స్ ఏర్పాటు చేయాలి. రెండవ మరియు మూడవ ఫ్లోర్ లలో మూల్యాంకనం నిర్వహించే ఉపాధ్యాయుల వారి వయసు దృష్ట్యా లిఫ్ట్ సదుపాయం కల్పించాలి. గత సంవత్సరం ఎస్ఎస్సి స్పాటు కు సంబంధించి రెమ్యూనరేషను విడుదల చేయాలి.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఠాగూర్ బాలాజీ సింగ్



**కల్వకుర్తి, ఏప్రిల్ 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):** నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కరుణాకర్ రెడ్డి తండ్రి బుచ్చిరెడ్డి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఠాకూర్ బాలాజీ సింగ్ బుచ్చిరెడ్డి నివాసానికి చేరుకొని స్వర్గస్తులైన వారి పార్థివ దేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం అందించారు.

## మూడవ రోజు వెంకటేశ్వర స్వామి కళ్యాణం మహోత్సవం కార్యక్రమానికి హాజరైన..

### –తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు నన్నూరు నర్సిరెడ్డి..



**షాద్ నగర్, ఏప్రిల్ 9(నీలగిరి ఎక్స్ ప్రెస్)** బ్రహ్మోత్సవల భాగంగా మూడవ రోజూ పురస్కరించుకొని శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం మహోత్సవం కార్యక్రమానికి హాజరైన తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ నన్నూరు నర్సిరెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు,అగ్గనూర్ బస్వం,సాయిశ్వర్ రెడ్డి పలబట్ల బాలరాజు ఒగ్గు కిషోర్,కుమార్ గౌడ్,గజావాడ నర్సింలు శ్రీనివాస్, నర్సింలు, రాం భూపాల్ తదితరులు పాల్గొన్నారు..

# ఇంటి పండుగలా రజతోత్సవ సభకు రావాలి

-సన్నాహక సమావేశంలో గట్టు, వాకిటి



**వనపర్తి,ఏప్రిల్ 9( నీలగిరి ఎక్స్ ప్రెస్):** కె.సి.ఆర్ అధ్యక్షతన ఏప్రిల్ 27న వరంగల్ నందు జరగబోవు రజతోత్సవ సంబరాల కొరకు సన్నాహక సమావేశం ఈరోజు మెట్టుపల్లి(6వ వార్డ్)నందు జరిగింది. ఇట్టి సమావేశంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ 14 ఏండ్ల ఉద్యమ చరిత్ర అనంతరం 10ఏండ్ల అధికారంలో తెలంగాణ సుభిక్షంగా ఉండి హరిజన,గిరిజన,బడుగు వర్గాలు,రైతు కార్మిక కర్షక విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారు అని అన్నారు.అనేక దుష్ప్రచారాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని కరెంట్ ,రైతు భరోసా రైతు రుణ మాఫీ రైతు భీమా వంటి పథకాలకు తిలోదకాలు ఇచ్చింది అని దుయ్యబట్టారు. ఆరు గ్యారంటీలు,420 హామీలు మహిళలకు 2500,తులం బంగారం,నిరుద్యోగ భృతి,విద్యార్థులకు విద్యా భరోసా, స్కూటీలు వంటి పథకాలు తుంగలో తొక్కి ప్రజలను హరిగోసా పెడుతుందనిఅందుకే ప్రభుత్వ మెడలు వంచి హామీలు అమలు చేసేవరకు పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని తెలంగాణ అస్థిత్వం కోసం పుట్టిన పార్టీ బి.ఆర్.ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు పండగలా తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందని ఈ సభ విజయవంతం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పెండెం.కురుమూర్తి యాదవ్ ,నందిమల్ల.అశోక్, గంధం.పరంజ్యోతి,గులాం ఖాదర్ ఖాన్,బండారు.కృష్ణ, నాగన్న యాదవ్, కంచె.రవి, ఉంగ్లం . తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి,జోహెబ్ హుస్సేన్, డాక్టర్. ధ్యానియల్, సూర్యవంశం .గిరి,స్టార్.రహీమ్, ఆరీఫ్, సింగణమోని.గోపాల్, తిరుపతి యాదవ్, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

మమ్మల్ని సంప్రదించడానికి:

ఇమెయిల్: neelagiriexpress@gmail.com

సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

## డాక్టరేట్ సాధించిన ఇస్లావత్ రవికి అభినందనల వెల్లువ



**దేవరకొండ, ఏప్రిల్ 9 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

స్వగ్రామం దుబ్బతండాకు చెందిన ఇస్లావత్ రవి తన ప్రతిభ, పట్టుదలతో పీహెచ్‌డీ విద్యను పూర్తి చేసి గ్రామం గర్వకారణంగా నిలిచారు. పేద వ్యవసాయ కుటుంబంలో జన్మించిన రవి, ఉన్నత విద్యల సాధనతో గిరిజన సమాజానికి ఆదర్శంగా నిలిచారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టర్ ఎం. ఉపేందర్ కుమార్ పర్యవేక్షణలో "ఆండ్రాయిడ్ అప్లికేషన్లలో మాల్వేర్ గుర్తింపు కోసం ఒక హైబ్రిడ్ ట్యూనింగ్ ఫ్రేమ్‌వర్క్" అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి డాక్టరేట్ పొందారు. ఈ ఘనత సందర్భంగా గ్రామస్థులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు ఆయనను ఘనంగా అభినందించారు. మాజీ సర్పంచ్ ఇస్లావత్ చంద్రి లక్ష్మణ్ నాయక్, మరిచెట్టు తండా మాజీ సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్ తదితరులు రవికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. తల్లిదండ్రులు తన బిడ్డ ఈ స్థాయికి ఎదగడం పట్ల గర్వంగా భావిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో పలువురు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ, రవి విజయాన్ని గిరిజన యువతకు ప్రేరణగా అభివర్ణించారు.

# సన్నబియ్యం పథకం ద్వారా పేదలకు లబ్ధి చేకూరుతుంది

-షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

-సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**షాద్ నగర్, ఏప్రిల్ 9(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

:పేద, ధనిక అనే తేడా లేకుండా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.పేద,ధనిక అనే తేడా లేకుండా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు అన్నారు. బుధవారం ఫరూఖ్ నగర్ మండలంలోని చించోడ్ గ్రామంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం దేశంలో ఎక్కడాలేని విధంగా మన రాష్ట్రంలో మొదటి సారిగా ప్రారంభించారన్నారు. పేద, ధనిక అనే భేదాలు లేకుండా అందరికీ ఒకే రకమైన ఆహారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేసిందన్నారు. అదేవిధంగా ఎస్సీ సబ్ ప్లాన్ లో భాగంగా సీ.ఆర్.ఆర్ నిధుల ద్వారా మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు (10.0 లక్షలు) శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజు గౌడ్,సూర్య ప్రకాష్, రేకల శ్రీనివాస్ ,అక్కి గారి అనంతం, బాబా,శ్రీధర్ రెడ్డి ,జమాల్పూర్ రాజు ,యాదయ్య ,రఘురాం ,సర్దార్ హాజీ, అక్బర్, ప్రసాద్ ,రాజేందర్ రెడ్డి, తుపాకుల శేఖర్,నవీన్ తదితరులు పాల్గొన్నారు..

## పోలీసు అధికారులను సన్మానించిన హిందూ వాహిని

-శ్రీరామ శోభాయాత్ర విజయవంతం సందర్భంగా సన్మానం

-షాద్ నగర్ ఏసిపి రంగస్వామి, సీఐ విజయ్ కుమార్ లను కలుసుకున్న హిందు వాహిని నేతలు




**షాద్ నగర్, ఏప్రిల్ 9(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

శ్రీరామ నవమి సందర్భంగా హిందూ వాహిని ఆధ్వర్యంలో షాద్ నగర్ పట్టణంలో నిర్వహించిన శ్రీరామ శోభా యాత్ర విజయవంతం కావడంలో పోలీస్ శాఖ వారు క్రియాశీల పాత్ర పోషించారని హిందు వాహిని నాయకులు పోలీసు శాఖ అధికారులను సన్మానించారు. శోభయాత్రకు పూర్తి బందోబస్త్ కల్పించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేసిన షాద్ నగర్ ఏసీపీ రంగస్వామి, షాద్ నగర్ టౌన్ సీఐ విజయ్ కుమార్ లను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందు వాహిని నాయకులు చెట్ల వెంకటేశ్, హిందు వాహిని అధ్యక్షుడు గుడాల రమేష్,హిందు వాహిని జిల్లా కో కన్వీనర్ సల్ల మహేష్,అమ్మాపూర్ శేఖర్ గౌడ్,పద్మ వెంకటేష్, శివశంకర్, రఘు,శ్రీనాథ్,ఆర్కే,అజయ్,శ్రీను,భరత్, శివ తదితరులు పాల్గొనడం జరిగింది..

## వినికిడి యంత్రం అందచేసిన మట్ట వెంకటయ్య గౌడ్




**వెల్దండ, ఏప్రిల్ 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

వెల్దండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లడి రంగయ్య వినికిడి సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, రంగయ్యకు వైద్య పరీక్షలు నిర్వహించారు. తరువాత, తన సొంత నిధులతో లి?25,000 విలువైన వినికిడి యంత్రాన్నిలి కొనుగోలు చేసి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమక్షంలో అల్లడి రంగయ్యకు బహుకరించారు. ఈ ఉదార చర్య స్థానికంగా ప్రశంసలు అందుకుంది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, సిమ్ముల తిరుపతిరెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షుడు కొయ్యల పుల్లయ్య, ఎండి రషీద్, కృపానందం, మారేపల్లి శీను, దాసరి మహేష్, గంటల రామకృష్ణ, జంగిల్ కొండల్, మట్ట నాగార్జున, గోరేటి భరత్, రమేష్, శివరాజ్, భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వడ దెబ్బతో వ్యవసాయ కూలీ మృతి..



**పరకాల ఏప్రిల్ 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):** పరకాల మున్సిపాలిటీ విలీన గ్రామం సీతారాంపురంకు చెందిన కుసుంబ మోతే రావు రోజువారి కూలీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. రోజువారి లాగే ఏప్రిల్ 8న కూలి పనికి వెళ్తూ వడదెబ్బ తాకడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. కుటుంబ యజమాని మరణించడంతో శోకసముద్రంలో మునిగిపోయారు. మోతే రావుకు భార్య కుమారుడు కూతురు ఉన్నారు.

## ఏసీబీ వలలో పట్టుపడ్డ పసర కొండ సురేష్



**కరీంనగర్, ఏప్రిల్ 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట ఐకెపి కార్యాలయ సమన్వయకర్త పసర కొండ సురేష్ అవినీతి నిరోధక శాఖకు పట్టుబడ్డారు ఒక వ్యక్తికి రావాల్సిన సంవత్సరం జీతం 60 వేల రూపాయలు విడుదల చేయడం కోసం సహాయం చేసేందుకు 20,000 రూపాయలను డిమాండ్ చేసి 10,000 రూపాయలు తీసుకుంటూ పట్టుపడ్డారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలి

**సిపిఐ నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశురాములు**



**కల్వకుర్తి, ఏప్రిల్ 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కల్వకుర్తి పట్టణం మహబూబ్ నగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ముందు బుధవారం ఉదయం కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలను తగ్గించాలని సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశురాములు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిపోయి పెట్రోలు డీజిల్ వంటగ్యాస్ ధరలను పెంచి సామాన్య ప్రజలపై భారం మోపుతుందని అన్నారు. పెట్రోల్ డీజిల్ కు రెండు రూపాయలు, వంట గ్యాస్ పై 50 రూపాయలు పెంచి పేద ప్రజలను నిండా ముంచుతుందని అన్నారు. ఇప్పటికైనా పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు గడ్డం శ్రీనివాసులు నేరటి రాజు రామస్వామి ప్రశాంత్ రాజు శివుడు భూపాల్ మైబు తదితరులు పాల్గొన్నారు.

# సీఐ ప్రమోద్ కుమార్ బదిలీ

**ఆమనగల్లు, ఏప్రిల్ 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు సీఐగా విజయవంతంగా సేవలందించిన బి. ప్రమోద్ కుమార్ ఆర్జీఐ ఎయిర్‌పోర్ట్ ట్రాఫిక్ విభాగానికి బదిలీ అయ్యారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం బుధవారం రాత్రి ఈ బదిలీలకు సంబంధించి అధికారిక ఉత్తర్వులను విడుదల చేసింది. ప్రశంసనీయమైన అనుభవంతో వి. జానకీరాం రెడ్డి ఆమనగల్లుకు కొత్త సీఐగా బాధ్యతలు స్వీకరించనున్నారు. పలు కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన అనుభవజ్ఞుడైన శ్రీ జానకీరాం రెడ్డి స్థానిక పోలీస్ శాఖలో మరింత ప్రగతికి దోహదం చేస్తారనే విశ్వాసం ఉంది.

# ప్రభుత్వ ఉద్యోగుల.. సమస్యల పరిష్కారమే జేఏసీ లక్ష్యం





**- తెలంగాణ ఉద్యోగ జేఏసీ సమావేశంలో వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు**

**- జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో 37 డిమాండ్లతో ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావుకు, జీఏడీ కార్యదర్శి రఘునంధన్ రావుకు వినతి...**

హైదరాబాద్, ఏప్రిల్ 9(నీలగిరి ఎక్స్ ప్రెస్): ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే జేఏసీ లక్ష్యం అని జేఏసీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి అన్నారు. ఉద్యోగుల సమస్యలను సాధ్యమైనంత త్వరగా ప్రభుత్వం పరిష్కరించేలా ప్రయత్నం చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. హైదరాబాద్ లోని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ కార్యాలయంలో బుధవారం జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి అధ్యక్షతన తెలంగాణ ఉద్యోగ సంఘాల నాయకులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అన్ని విభాగాల ప్రభుత్వ ఉద్యోగుల ప్రధాన సమస్యలపై వివిద ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సుదీర్ఘంగా చర్చించారు.

**ప్రధానంగా 37 సమస్యలపై వినతి...**

తెలంగాణ ఉద్యోగ జేఏసీ సమావేశంలో వివిద ఉద్యోగ సంఘాల ప్రతినిధులు లేవనెత్తిన 37 ప్రధాన సమస్యలపై జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జేఏసీ ప్రతినిధి బృందం క్యాబినెట్ సబ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు కె.కేశవరావుకు వివిద ఉద్యోగ సంఘాల ప్రతినిధులు వినతి పత్రం అందించారు. జేఏసీ వినతి పత్రంపై సానుకూలంగా స్పందించిన కేశవరావు ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై త్వరలోనే నిర్వహించనున్న క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో ఓ నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి తెలిపారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై జీఏడీ (పొలిటికల్) ముఖ్యకార్యదర్శి రఘునంధన్ రావుకు కూడా 37 సమస్యలతో కూడిన వినతి పత్రం అందించారు. తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జేఏసీ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.రామకృష్ణ, టీఏపీయూఎస్ ప్రెసిడింట్ హన్మంత్ రావు, తెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ దర్శన్ గౌడ్, టీఈఏ ప్రెసిడెంట్ డా.జి.నిర్మల, టీజీటీఏ జనరల్ సెక్రటరీ రమేష్ పాక, ఎస్జీటీయూ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కత్తి జనార్ధన్ రావు, హెచ్ఎండబ్ల్యూఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుగందిని, టీజీ ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ మహేష్, టీజీ ఎం అండ్ హెచ్ రాబర్ట్ బ్రూస్, రీడిప్లాయిడ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ ఈశ్వర్ తో పాటు హెమలత, చంద్రశేఖర్ గౌడ్, కొంగల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

**వినతి పత్రంలో పేర్కొన్న ప్రధాన డిమాండ్లు..**

ఉద్యోగుల కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత చికిత్స అందించడం.

మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులపై సీలింగ్ పెంపు, పెండింగ్ బిల్లులకు ముందుగానే క్లియరెన్స్ చేయాలి. ఉద్యోగులకు కార్పొరేట్ ఆసుపత్రులలో ఉన్న చికిత్స ధరల ప్రకారం చికిత్స అందించాలి.

బిల్లుల క్లియరెన్స్, ఇ-కుబేర్ ద్వారా ప్రాధాన్యతా ప్రాతిపదికన గ్రీన్ ఛానెల్ ద్వారా రూ.10 లక్షలు అందించడం.

సాధారణ బదిలీలు ప్రతి సంవత్సరం ఏప్రిల్/మే నెలలో చేపట్టాలి. జీవో 317లో పౌజ్, మెడికల్, వికలాంగ కేసుల్లో ఉద్యోగుల బదిలీలకు అనుమతి ఇవ్వాలి. జీవో 317 బదిలీలలో సెంట్రల్ స్పౌజ్ కేసులు, ఇంటర్ డిస్ట్రిక్ట్ స్పౌజ్ కేసులను భవిష్యత్ ఖాళీలను గుర్తించాలి. సీనియారిటీ ప్రకారం ఇతర జోన్‌లకు బదిలీ చేయబడిన ఉద్యోగులు భవిష్యత్తులో గతంలో పనిచేసిన జోన్‌లు/మల్టీ జోన్‌లలో ఏర్పడే ఖాళీలలో తిరిగి తీసుకోవాలి. ఇతర జిల్లాలకు బదిలీ చేయబడిన ఉద్యోగులను వారి స్థానిక జిల్లాలకు కేటాయించాలి. జీవో 317 పోర్టల్‌లో ఒంటరి ఉద్యోగులకు ఎంపిక చేపట్టాలి.

హెచ్ఆర్ పాలసీని అమలు చేయడానికి, అవుట్ సోర్స్ ఉద్యోగుల సేవలను క్రమబద్ధీకరించడానికి ప్రైవేట్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలను తొలగించి ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి, హెల్త్ కార్డులు జారీ చేయాలి.సార్వత్రిక ఎన్నికల సమయంలో బదిలీ చేయబడిన తహశీల్దార్లు / నాయబ్ తహశీల్దార్లు మరియు ఇతర అధికారులను స్వంత ప్రాంతాలకు బదిలీ చేయాలి. గ్రామ పరిపాలన అధికారి గా రెవెన్యూ శాఖలో తిరిగి రావాలని ఆప్షన్లు ఎంచుకున్న వీఆర్వో లు మరియు వి ఆర్ ఏ ఎస్ లకు ప్రమోషన్ ఛానెల్‌ని ఏర్పాటు చేస్తూ జాబ్ చార్ట్ రూపొందించాలి. అర్హత ప్రకారం 61 మంది వి ఆర్ ఏలు జిపిఓ లు పోస్ట్ కొరకు ఆప్షన్లు ఇవ్వాలి. అన్ని డిపార్ట్‌మెంట్లలోని క్యాడర్ వారీగా ఉన్న ఖాళీలను పదోన్నతి ద్వారా రిక్రూట్‌మెంట్ లేకుండా భర్తీ చేయవచ్చు. బకాయిలతో పాటు 01.01.2025 నాటికి పెండింగ్‌లో ఉన్న డియర్‌నెస్ అలవెన్స్‌ల విడుదల చేయాలి.

వేతన సవరణ సంఘం నివేదికను ఖరారు చేయాలి. పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు మరియు పెన్షనర్లందరికీ 51% ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలి. తెలంగాణలోని వివిధ శాఖల అధికారులకు కేటాయించిన వాహనాల హైర్ ఛార్జీల పెండింగ్ చెల్లింపుల విడుదల చేయాలి.గృహ నిర్మాణ అడ్వాన్స్ ఫెస్టివల్ అడ్వాన్స్ రుణాలు మరియు అడ్వాన్సులను పెంచాలి. రిటైర్డ్ ఉద్యోగులకు రిటైర్మెంట్ రోజున పెన్షనరీ ప్రయోజనాలను అందించాలి. తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు మరియు వార్షిక బడ్జెట్‌ను అందించాలి.

300 రోజుల ఈ ఎల్ సీలింగ్ పరిమితిని 365 రోజులకు పెంచాలి. గ్రాట్యుటీ మొత్తాన్ని రూ.20 లక్షల కంటే ఎక్కువ పెంచాలి. డివిజన్ %ు% మండల స్థాయికి నగరంలో 35% మరియు జిల్లా హెచ్ క్యూ లు 30% కంటే తక్కువ కాకుండా హెచ్ఆర్ఏ పెంచాలి. సిఆర్‌పిసి సెక్షన్ 197లో అందించిన విధంగా డిపార్ట్‌మెంట్ హెడ్ ముందస్తు అనుమతి లేకుండా, విధులు నిర్వర్తిస్తున్నప్పుడు పబ్లిక్ సర్వెంట్‌లపై ఎటువంటి క్రిమినల్ కేసులు బుక్ చేయవద్దు. దయచేసి ముందస్తు తేదీలో సర్వీస్‌లో ఉండి మరణించిన ఉద్యోగుల బంధువులకు కారుణ్య నియామకాలు ఇవ్వాలి. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌కు బదులుగా పాత పెన్షన్ స్కీమ్ ను అమలు చేయాలి. సి.పి.ఎస్ ఉద్యోగి మరణించిన సందర్భాల్లో, మరణించిన కుటుంబానికి కుటుంబ పెన్షన్ మంజూరు చేసేటప్పుడు, %జూా% ఫండ్‌కు మినహాయించబడిన మొత్తం మరణించిన ఉద్యోగుల బంధువులకు తిరిగి ఇవ్వాలి.

-రెవెన్యూ ఉద్యోగుల కోసం రెవెన్యూ శిక్షణ అకాడమీ ఏర్పాటు చేయాలి.

-శారీరక వికలాంగ ఉద్యోగులకు ప్రమోషన్లలో 4% రిజర్వేషన్లు అందించాలి.

-నిబంధనల ప్రకారం వైకల్య ప్రమాణాల శాతాన్ని 70% నుండి 40%కి తగ్గించాలి.

-రిక్రూట్‌మెంట్ కౌన్సెలింగ్‌లో శారీరక వికలాంగ ఉద్యోగులకు ప్రాధాన్యత ఇవ్వాలి.

-ఎస్ జి టి మరియు స్కూల్ అసిస్టెంట్ల పే స్కేల్ మధ్య అసమానత పిఆర్ సి లో తగ్గించాలి.

ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేసే అవకాశం కల్పించాలి. ప్రతి ప్రాథమిక పాఠశాలలో పి ఎస్ హెచ్ ఎం పిఎస్ హెచ్ పోస్ట్ మంజూరు చేయాలి. తమ హక్కుల కోసం నిరసనలు చేస్తున్న 1990 సమగ్ర శిక్షా ఉద్యోగులకు న్యాయం చేయాలి. అన్ని విభాగాలలోని ఉద్యోగులకు సురక్షితమైన పర్యావరణం మరియు ఆరోగ్య పని పరిస్థితులను అందించాలి.ప్రభుత్వ ఉద్యోగులందరికీ, సంబంధిత జిల్లాల హెడ్ క్వార్టర్స్‌లో లేదా నిర్దేశించిన ప్రదేశాలలో ఇంటి స్థలాలను కేటీయించాలి.

# భీమ్ దీక్ష ముగింపు సభకు ప్రోత్సాహం



**వెల్దండ, ఏప్రిల్ 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఈనెల 13న రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని చౌరస్తాలో భారీ బహిరంగ సభగా నిర్వహించబడే లిభీమ్ దీక్ష ముగింపు సభకు ప్రజలు విశేషంగా హాజరుకావాలని లిలిస్వేరోస్‌లి నాయకులు దుబ్బ నాగేష్, జంగిలి నిరంజన్, ఆర్ఎస్పి ఫౌండేషన్ అశ్విని కుమార్, దొబ్బల భాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం మండల స్థాయి స్వేరోస్ విస్తృత సమావేశంలో, గిరిజన భవన్‌లో జరిగిన ఈ సమావేశం సందర్భంగా వారు లిస్వేరోస్ ఫౌదర్ చైర్మన్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌లి జ్ఞాన సమాజ నిర్మాణం కోసం ప్రతిరోజూ కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ సభలో భాగంగా లిభయ వియోచన దినంలి నిర్వహించబడుతుందని, భయాన్ని నిర్మూలించడం ద్వారా మాత్రమే అనగారిన వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు. తలకొండపల్లి చౌరస్తాలో నిర్వహించబడే ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లిస్వేరోస్‌లి నాయకులు పెద్ద సంఖ్యలో హాజరుకానుండగా, మండల కేంద్రం నుండి కూడా ప్రజలు భారీగా తరలిరావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీరో నాయకులు రాజు, ప్రభాకర్, రవి, రామా, అర్జున్, కొండల్, శంకర, ప్రభాకర్, మహేష్, గ్రామాల లిస్వేరోస్‌లి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొనడం జరుగుతుందని సమాచారం.

## బిడ్డను చంపి తల్లి ఆత్మహత్య




**పెద్దపల్లి టౌన్/ఏప్రిల్ 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆ తల్లికి ఏ కష్టం వచ్చిందో ఏమో కానీ, మూడేండ్ల కూతురును చంపి, ఆత్మహత్య చేసుకున్నది. ఈ ఘటన పెద్దపల్లిలో విషాదాన్ని నింపింది. ఎస్ఐ లక్ష్మణరావు తెలిపిన వివరాల ప్రకారం.. జూలపల్లి మండల కేంద్రానికి చెందిన లోక వేణుగోపాల్‌రెడ్డి తన భార్య సాహితీతో కలిసి పెద్దపల్లి పట్టణంలోని టీచర్స్‌కాలనీలో నివాసం ఉంటున్నాడు. వీరికి నాలుగేండ్ల క్రితం వివాహం కాగా, కూతురు రితన్యరెడ్డి(3) ఉన్నది.వేణుగోపాల్‌రెడ్డి ఎల్‌ఐసీలో ఉద్యోగం చేస్తున్నాడు. అయితే బుధవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో సాహితీ తన బిడ్డ రితన్యరెడ్డిని చంపి, ఆ తర్వాత ఆమె ఫ్యాన్‌కు ఉరేసుకున్నది. మృతదేహాలను ప్రభుత్వ దవాఖానకు తరలించి పంచనామా చేశారు. కాగా, ఆత్మహత్యకు గల కారణాలు పూర్తిగా తెలియాల్సి ఉన్నదని, ప్రాథమికంగా అందిన ఫిర్యాదు మేరకు కేసు దర్యా ప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు

## అమెరికా ఉత్పత్తులపై చైనాలో 84 శాతం టారిఫ్..!



**అమెరికా,ఏప్రిల్ 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):** అగ్రరాజ్యం అమెరికా, డ్రాగన్ కంట్రీ చైనా ట్రేడ్ వార్‌లో ఢీ అంటే ఢీ అంటున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదలు పెట్టిన టారిఫ్ వార్‌ను చైనా కూడా అదే స్థాయిలో తిప్పికొడుతోంది. డ్రాగన్ దేశం నుంచి వచ్చే వస్తువులపై అమెరికా 104 శాతం సుంకం విధించగా.. అమెరికా ఉత్పత్తులపై తాము 84 శాతం సుంకం విధిస్తున్నామని చైనా తాజాగా ప్రకటించింది. ఏప్రిల్ 10 నూతన టారిఫ్‌లు అమల్లోకి వస్తాయని చైనా ఆర్థిక శాఖ ప్రకటించింది.ఇటీవల చైనాపై అమెరికా సుంకాలు విధించడంతో ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34 శాతం అదనపు సుంకం విధించాలని చైనా నిర్ణయించింది. దాంతో భగ్గుమన్న ట్రంప్.. ఏప్రిల్ 8లోగా చైనా తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు. లేకుంటే అదనంగా మరో 50 శాతం ప్రతీకార సుంకం విధిస్తానని బెదిరించారు. ఇచ్చిన గడువు ముగిసినా చైనా స్పందించకపోవడంతో తాను చెప్పినట్లుగానే చేశారు. గతంలో విధించిన 54 శాతానికి అదనంగా 50 శాతం జోడించడంతో చైనాపై అమెరికా విధించిన సుంకాలు 104 శాతానికి చేరుకున్నాయి. దాంతో అమెరికా అహంకారంతో వ్యవహరిస్తోందని, బెదిరింపులకు పాల్పడుతోందని చైనా ఆరోపించింది. అమెరికా టారిఫ్‌లకు ప్రతిగా తాము కూడా ఆ దేశ ఉత్పత్తులపై మరో 50 శాతం సుంకాలను పెంచుతున్నామని ప్రకటించింది.

## విక్టరీ డే పరేడ్..
## ప్రధాని మోదీని ఆహ్వానించిన రష్యా



**రష్యా ఏప్రిల్ 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి రష్యా నుంచి మరోసారి ఆహ్వానం అందింది. మే 9న నిర్వహించే విక్టరీ డే పరేడ్ వేడుకల్లో పాల్గొనాలని మోదీకి క్రెమ్లిన్ ఆహ్వానం పంపింది. ఈ విషయాన్ని ఆ దేశ ఉప విదేశాంగ శాఖ మంత్రి ఆండ్రీ రుడెంకో వెల్లడించారు.రెండో ప్రపంచయుద్ధంలో నాజీ జర్మనీపై విజయానికి గుర్తుగా ఏటా మే 9న రష్యా విక్టరీ డే పరేడ్ నిర్వహిస్తుంది. జర్మనీపై విజయం సాధించి 80 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు రష్యా ఏర్పాట్లు చేస్తోంది. ఇక ఈ వేడుకల్లో పాల్గొనాలని రష్యా తన మిత్రదేశాలకు ఆహ్వానం పంపుతోంది. ఇందులో భాగంగానే ప్రధాని మోదీకి కూడా ఆహ్వానం పంపింది. విక్టరీ డే వేడుకలకు ప్రధాని మోదీ హాజరవుతారని తాము ఆశిస్తున్నట్లు ఆండ్రీ రుడెంకో తెలిపారు. కాగా, గతేడాది జూలైలో ప్రధాని మోదీ రష్యా పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. దాదాపు ఐదేళ్ల తర్వాత ఆ దేశంలో పర్యటించారు. గత పర్యటన సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ను భారత్ సందర్శించాలని ఆహ్వానించారు. మోదీ ఆహ్వానాన్ని పుతిన్ కూడా అంగీకరించారు. అయితే, తేదీలు మాత్రం ఇంకా ఖరారు కాలేదు. 'పుతిన్ భారత పర్యటనకు సన్నాహాలు జరుగుతున్నాయి. మోదీ ఆహ్వానాన్ని ఆయన అంగీకరించారు. గతేడాది మోదీ మాస్కోలో పర్యటించారు.. ఇప్పుడు మా వంతు' అని రష్యా రాయబార కార్యాలయం గత నెల వెల్లడించిన విషయం తెలిసిందే. ఇక పుతిన్, మోదీలు తరచూ ఫోన్‌లో టచ్‌లోనే ఉన్నారు.

# సిర్సనగండ్ల శ్రీరామక్షేత్ర అభివృద్ధిపై సానుకూలంగా స్పందించిన ఎంపీ డీకే అరుణకి ధన్యవాదాలు

**-సామాజిక కార్యకర్త దండు నరేష్**







**నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 9(నీలగిరి ఎక్స్ ప్రెస్)** భద్రాద్రి తరహాలో ప్రముఖ రామక్షేత్రంగా చరిత్రలో నిలిచే సామర్థ్యం ఉన్న సిర్సనగండ్ల శ్రీరామాలయం అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపించాలని సామాజిక కార్యకర్త దండు నరేష్ విజ్ఞప్తి చేశారు. ప్రచురించిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ – "హైదరాబాద్‌కు అత్యంత సమీపంలో ఉన్నప్పటికీ, సిర్సనగండ్ల దేవస్థానం అభివృద్ధి జరగకపోవడం శోచనీయమన్నారు. ఇక్కడ 1400 ఎకరాల విస్తీర్ణంలో అడవులు, కొండలు, ప్రకృతి శోభలు ఉన్నా సరే, రాజకీయ నాయకుల చిత్తశుద్ధి లేక అభివృద్ధి గమనించదన్నారు. భద్రాద్రి తరువాత 'అపర భద్రాచలం'గా ప్రసిద్ధిచెందిన ఈ క్షేత్రం ప్రాచీన ఆలయంగా, అద్భుతమైన ఆధ్యాత్మిక స్థలంగా నిలుస్తుందని చెప్పారు." ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రసాద్ స్కీం పరిధిలో ఈ ఆలయాన్ని చేర్చేందుకు బీజేపీ నాయకురాలు డీకే అరుణ చేసిన సిఫారసును స్వాగతిస్తున్నామని తెలిపారు. అయితే ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యక్ష దృష్టి సారించి ఆలయాన్ని పర్యాటక, మతపరంగా అభివృద్ధి చేయాలని కోరారు. "ఈ ఆలయాన్ని కేంద్రంగా చేసుకొని పరిసర గ్రామాలైన తాండాలు, పల్లెల ఆర్థికంగా, సాంస్కృతికంగా ఎదిగే అవకాశం ఉంది. ఇదే సమయంలో శ్రీరామునికి అంకితమైన లక్షలాది భక్తుల కోరికను నెరవేర్చేలా ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి," అని నరేష్ పేర్కొన్నారు. ప్రస్తుతం బ్రహ్మోత్సవాలు జరుగుతున్న ఈ పుణ్యక్షేత్రాన్ని తెలంగాణ జేజమ్మ డీకే అరుణ స్వయంగా దర్శించి ఆలయ ఔనత్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయాలని, అది రాష్ట్రంలో హిందూ సంప్రదాయ పునరుద్ధరణకు మార్గం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మంచు కుటుంబంలో ముదురుతున్న వివాదం

**జల్‌పల్లి నివాసం ముందు మనోజ్ బైఠాయింపు**
**ఉద్రిక్తతలు చోటు చేసుకోకుండా పోలీసుల మొహరింపు**
**ఆస్తి పంచాయితీ కాదంటున్న మంచు మనోజ్**



**హైదరాబాద్, ఏప్రిల్ 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):** నటుడు మోహన్‌బాబు కుటుంబం మరోమారు రోడ్డున పడింది. సొంత గొడవలతో పోలీస్ స్టేషన్ ఎక్కిన తనయులు తాజాగా మరో వివాదంతో ముందుకు వచ్చారు. ఇలా తాజాగా మరోసారి వార్తల్లో నిలిచింది. తన కారు పోయిందని పేర్కొంటూ మనోజ్ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసి,ఇదంతా తన సోదరుడు విష్ణు చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలోనే బుధవారం ఉదయం జల్‌పల్లి నివాసం వద్దకు చేరుకున్న మనోజ్.. గేటు బయట భైఠాయించి నిరసన తెలియజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తమది ఆస్తి గొడవ కాదన్నారు. తన జుట్టు విష్ణు చేతుల్లోకి ఇచ్చేందుకు ఇలా చేస్తున్నారని ఆరోపించారు. నాకు ఈ ఆస్తి వద్దని నాన్నకు ఎప్పుడో చెప్పాను. ఇది ఆస్తి గొడవ కాదు. విద్యార్థుల భవిష్యత్తు కోసమే ఇదంతా. అక్కడే మొదలైంది ఈ గొడవ. డిసెంబర్ నుంచి గొడవలు జరుగుతున్నా పోలీసులు ఇప్పటివరకూ ఒక్క ఛార్జ్ షీట్ ఫైల్ చేయలేదు. కత్తులు, గన్‌లతో రౌడీలు మమ్మల్ని కొట్టడానికి వచ్చారు. దానికి సంబంధించిన సాక్ష్యాధారాలను పోలీసులకు ఇచ్చాను. ఇంట్లో నా పెంపుడు జంతువులు, ఇతర వస్తువులు ఉన్నాయి. వాటికోసమే వచ్చా అని మనోజ్ చెప్పారు. పాప పుట్టినరోజు కోసం మేం జయపుర వెళ్లిన తర్వాత విష్ణు ప్లాన్ చేసి ఇదంతా చేశారు. విష్ణు అనుచరులు ఇంటికి వచ్చి కార్లను తీసుకెళ్లారు. నా సెక్యూరిటీ-పై దాడి చేశారు. కమిషనర్ ఇచ్చిన బైండోవర్‌ను వాళ్లు ఎన్నోసార్లు దాటారు. నేను తప్పు చేశానని, ఆస్తి అడిగానని ఒక్క సాక్ష్యాధారం బయటపెట్టమనండి. అప్పుడు వాళ్లందరి కాళ్లపై పడి క్షమాపణ కోరతా. చోరీ గురించి పోలీసులకు చెబుతున్నా యాక్షన్ తీసుకోవడం లేదు. నా సెక్యూరిటీ- ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవట్లేదు. ఇప్పుడు నా ఇంట్లోకి వెళ్లడానికి ఆర్డర్ కావాలని పోలీసులు అడుగుతున్నారు. మోహన్‌బాబు చెబితేనే లోపలికి పంపిస్తానని అంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నా విన్నపం ఒక్కటే. కోర్టు నోటీసులతో వచ్చినా లోపలకు పంపించడం లేదు. నా సమస్యను పరిష్కరించండని మనోజ్ విజ్ఞప్తి చేశారు. నా కుటుంబం నుంచి ఇప్పటివరకూ ఒక్క రూపాయి తీసుకోలేదు. బయట ప్రొడక్షన్‌లో హిట్ కొడితే తీసుకొచ్చి సొంత నిర్మాణ సంస్థలో సినిమా చేయాల్సిందేనని అనేవారు. విష్ణు కెరీర్ నిలబెట్టడం కోసం లేడీ గెటప్ కూడా వేశా. వాళ్ల కోసం ఎంతో గొడ్డు చాకిరీ చేశా. అయినా ఎందుకింతలా దిగజారుతున్నారో అర్థం కావడం లేదు. 'కన్నప్ప'కు పోటీ-గా 'భైరవం' విడుదల చేద్దాం అనుకున్నాం. టెన్షన్ పడిపోయి కన్నప్ప వాయిదా వేసుకున్నాడు. ఆ కోపాన్ని ఎలా తీర్చుకోవాలో తెలియక ఇదంతా చేస్తున్నాడు. ఇప్పుడు నా తల్లిదండ్రులకు ఈ తలనొప్పులు అవసరమా? విష్ణు ప్రశాంతంగా కూర్చొని మాట్లాడవచ్చు కదా అని మనోజ్ వ్యాఖ్యానించారు.కారు చోరీపై నార్సింగి పోలీసులకు సమాచారం ఇవ్వగా అది విష్ణు ఇంట్లో ఉన్నట్లు- గుర్తించారు. రికవరీకి వెళ్లినప్పుడు దాన్ని మాదాపూర్‌కు పంపించారని మనోజ్ మీడియాతో చెప్పారు. ఈక్రమంలోనే పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు చోటు-చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

## సీనియర్ ఐఏఎస్ రోనాల్డ్ రోస్‌కు ఊరట

**-తెలంగాణలో కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు**




**హైదరాబాద్, ఏప్రిల్ 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):** సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ రోనాల్డ్ రోస్‌కు క్యాట్‌లో ఊరట లభించింది. రోనాల్డ్ రోస్ తెలంగాణలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం రోనాల్డ్ రోస్.. ఏపీ ప్రభుత్వంలో ఆర్థికశాఖ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఇక తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యే ముందు రోనాల్డ్ రోస్.. విద్యుత్ శాఖ కార్యదర్శిగా కొనసాగారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం.. కేటాయించిన రాష్ట్రాల్లోరిపోర్ట్ చేయాలని ఐఏఎస్ అధికారులను గతేడాది అక్టోబర్‌లో డీవోపీటీ- ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ ఉత్తర్వులపై క్యాట్, హైకోర్టును ఆశ్రయించినా ఆయా ఐఏఎస్‌లకు ఊరట దక్కలేదు. దీంతో తెలంగాణ నుంచి ఏపీకి వెళ్లాల్సిన వాణిప్రసాద్, వాకాటి కరుణ, రొనాల్డ్ రోస్, ఆమ్రపాలి తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యారు. వెంటనే ఏపీలో రిపోర్ట్ చేశారు. మొత్తానికి ఏడు నెలల తర్వాత క్యాట్‌లో రోనాల్డ్ రోస్‌కు ఊరట దక్కింది. తెలంగాణలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది.

## మాజీ గవర్నర్ తమిళసైకి పితృ వియోగం

**సంతాపం తెలిపిన సిఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్, ఏప్రిల్ 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ మాజీ గవర్నర్ తమిళసై సౌందరరాజన్ తండ్రి,తమిళనాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, గొప్ప సాహితీవేత్త కుమారి అనంతన్ (హరికృష్ణన్ నాడార్ అనంతకృష్ణన్) మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మహాత్ముడి సిద్ధాంతాలను పునికిపుచ్చుకున్న దేశ భక్తుడు, తమిళ భాషా ప్రేమికుడు, అనంతన్ గారిని కోల్పోవడం ఎంతో బాధాకరం అని పేర్కొన్నారు. కుమారి అనంతన్ నాలుగుసార్లు శాసనసభకు, ఒకసారి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నో సేవలు అందించారని గుర్తుచేశారు. తండ్రిని కోల్పోయి దుఃఖంలో ఉన్న తమిళ సై కి, వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. అనంతన్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.

### ఈ నెల 12న తెలంగాణ జడ్జిల వార్షిక సమావేశం

**హైదరాబాద్, ఏప్రిల్ 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఈ నెల 12న తెలంగాణ జడ్జిల సంఘం వార్షిక జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేసినట్టు ప్రధాన కార్యదర్శి మురళీమోహన్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. సికింద్రాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర జ్యుడీషియల్ అకాడమీలో శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ పమిడిఘంటం శ్రీ నరసింహా, హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్‌పాల్, జస్టిస్ లక్ష్మణ్ హాజరుకానున్నారని తెలిపారు. తెలంగాణ జడ్జిల మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌజింగ్ సొసైటీ తరఫున మధ్యాహ్నం 2.30 నుంచి 4 గంటల వరకు గృహ నిర్మాణాల గురించి ప్రత్యేక చర్చ ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ జడ్జిల సంఘం అధ్యక్షులు కె.ప్రభాకర్‌రావు, బి.పాపిరెడ్డి (హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు)తో పాటు సభ్యులు పాల్గొంటారని తెలిపారు.